# కాంగ్రెస్ వస్తే పథకాలు ఖతమే



ధర్మారం : రైతుల,గంగపుత్రుల ఆత్మీయ సమ్మేళనంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే అభ్యర్థి మంత్రి ఈశ్వర్

- యాభైఏండ్ల పాలనలో చేసిందేమీలేదు
- బీఆర్ఎస్ హయాంలోనే అన్నివర్గాలకు మేలు
- కారు ఓటేసి కేసీఆర్‌ను హ్యాట్రిక్ సీఎం చేయాలి
- నన్ను గెలిపిస్తే గంగపుత్రులకు న్యాయం చేస్తా
- ధర్మపురి బీఆర్ఎస్ అభ్యర్థి, మంత్రి కొప్పుల ఈశ్వర్

ధర్మారం, నవంబర్ 5: 'రాష్ట్రాన్ని యాభై ఏండ్లు పాలించిన కాంగ్రెస్ ప్రజలకు చేసిందేమీ లేదు..ఇప్పుడు ఆ పార్టీ నాయకుల మాయమాటలు నమ్మి హస్తంగుర్తుకు ఓటేస్తే అభివృద్ధి, సంక్షేమ పథకాలను ఖతంచేస్తరు..ప్రజలు ఆలోచించి అభివృద్ధి చేసిన వారిని చూసి ఆదరించాలి.' అంటూ ధర్మపురి బీఆర్ఎస్ అభ్యర్థి, మంత్రి కొప్పుల ఈశ్వర్ విజ్ఞప్తిచేశారు. ఆదివారం ధర్మారంలోని జిల్లా ఆర్బీఎస్ మెంబర్ పూస్కూరు రామారావు ఇంటిలో నిర్వహించిన రైతులు, గంగపుత్రుల ఆత్మీయ సమ్మేళనానికి ఆయన హాజరయ్యారు. అంతకుముందు స్నేహ యూత్, వెల్డింగ్ దుకాణాల యజమానులతో సమావేశమయ్యారు. 300 మంది గంగపుత్ర మహిళలు బీఆర్ఎస్‌లో చేరారు. ఆయాచోట్ల మంత్రి కొప్పుల మాట్లాడారు. కాంగ్రెస్ పాలనలో కరెంట్‌లేక, తాగు, సాగునీరందక అష్టకష్టాలు అనుభవించారని గుర్తుచేశారు. రాత్రి కరెంట్‌కు అనేక మంది రైతులు మరణించిన ఉదంతాలు ఉన్నాయన్నారు. కేవలం రూ. 200 పింఛన్ ఇచ్చేవారని తెలిపారు. ఎరువుల కోసం దుకాణాల వద్ద క్యూలైన్లో చెప్పులు పెట్టాల్సిన దుస్థితి ఉండేదన్నారు. ఇప్పుడు ఆపార్టీ నాయకులు ఎన్నికల వేళ గ్రామాలకు వచ్చి మాయమాటలు చెబుతున్నారని మండిపడ్డారు. నాడు చేయని వారు ఇప్పుడు ఎలా చేస్తారని నిలదీయాలని ప్రజలకు సూచించారు. కానీ సీఎం కేసీఆర్ తొమ్మిదేండ్ల పాలనలో అనేక వినూత్న పథకాలు అమలు చేశారని చెప్పారు. మిషన్‌కాకతీయ ద్వారా చెరువులను పునరుద్ధరించారన్నారు. కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాలతో నిరుపేద ఆడబిడ్డల పెండ్లిళ్లకు అండగా నిలిచారని కొనియాడారు. గంగపుత్రులకు సమీకృత మత్స్య పథకం కింద వలలు, ద్విచక్రవాహనాలు అందించారని చెప్పారు. రూ. 200 ఉన్న పింఛన్‌ను రూ. 2 వేలకు పెంచారని, మళ్లీ గెలిపిస్తే రూ. 4 వేలు చేస్తారని పేర్కొన్నారు. ప్రజలు ఆలోచించాలని పథకాలు ఇచ్చిన పార్టీని ఆదరించాలని కోరారు. కారు గుర్తుకు ఓటేసి తనను గెలిపించాలని విజ్ఞప్తిచేశారు. గంగపుత్రుల సమస్యల పరిష్కారానికి కృషి చేసి అండగా ఉంటానని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా గంగపుత్ర సంఘం మండలాధ్యక్షుడు గుమ్ముల నర్సయ్య ఆధ్వర్యంలో గంగపుత్రులు మంత్రి ఈశ్వర్‌ను శాలువాతో సన్మానించారు. సంఘం మండలాధ్యక్షుడు నర్సయ్య , పత్తిపాక సర్పంచ్ బద్దం సుజా అధ్వర్యంలో మహిళలు, ధర్మారం మండల కేంద్రానికి చెందిన బీజేపీ యూత్ నాయకుడు దేవి సాయి పృథ్వీ, గురుపల్లి గ్రామాలకు చెందిన కాంగ్రెస్ నాయకులు ప్యాక్స్ చైర్మన్ బలరాంరెడ్డి, ఆర్‌బీఎస్ మండల సభ్యుడు పాక వెంకటేశం అధ్వర్యంలో బీఆర్ఎస్ లో చేరారు. వీరికి అమాత్యుడు గులాబీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. బీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు బాస తిరుపతిరావు అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఎంపీపీ ముత్యాల కరుణశ్రీ, జడ్పీటీసీ పూస్కూరు పద్మజ, ప్యాక్స్ చైర్మన్లు ముత్యాల బలరాంరెడ్డి, నోముల వెంకట్‌రెడ్డి, ఏఎంసీ చైర్మన్ కోమటిరెడ్డి బుచ్చిరెడ్డి, వైస్ ఎంపీపీ మేడవేని తిరుపతి, ఆర్‌బీఎస్ జిల్లా సభ్యులు పూస్కూరు రామారావు, ఎగ్గెల స్వామి, మండల కోఆర్డినేటర్ పాకాల రాజయ్య, ఎంపీటీసీ తుమ్మల రాంబాబు, మండల కోఆప్షన్ సభ్యుడు ఎండీ రఫీ, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు రాచూరి శ్రీధర్, పార్టీ మండల అధికార ప్రతినిధి గుర్రం మోహన్‌రెడ్డి, ఉప సర్పంచ్ ఆవుల లత, ధర్మపురి లక్ష్మీనరసింహ స్వామి ఆలయ బోర్డు సభ్యుడు జైన రాజమౌళి, ఆర్‌బీఎస్ బొమ్మారెడ్డిపల్లి క్లస్టర్ కన్వీనర్ పూస్కూరు నర్సింగారావు, సభ్యుడు దేవి రాజలింగయ్య, ప్రముఖ వ్యాపారవేత్త జిడిగి కిషన్, నాయకులు కొత్త మోహన్, ఆవుల శ్రీనివాస్, గాజుల రాజు, దొనికెని తిరుపతి, శాతరాజుల సుమన్, దేవి నళినీకాంత్, ఎండీ హఫీజ్ పాల్గొన్నారు.

# గులాబీ ప్రభంజనం ఖాయం



పెద్దపల్లి: యువకునికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి దాసరి మనోహర్‌రెడ్డి

- కుట్రలతో బీఆర్ఎస్ గెలుపును అడ్డుకోలేరు
- అభివృద్ధి ఎవరిదో.. అరాచకం ఎవరిదో ఆలోచించాలి
- పెద్దపల్లి బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి దాసరి మనోహర్‌రెడ్డి
- పార్టీలో యువకుల చేరిక

పెద్దపల్లి/ కాల్వశ్రీరాంపూర్ నవంబర్ 5: ఎవరెన్ని కుట్రలు చేసినా పెద్దపల్లి గడ్డపై గులాబీ ప్రభంజనం ఖాయమని పెద్దపల్లి బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి దాసరి మనోహర్‌రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. 'అభివృద్ధి చేసిందేవరో..సంక్షేమ ఫలాలు ఇచ్చిందేవరో..అరచకాలు ఎవరివో' ప్రజలు ఆలోచించాలని ఉద్బోధించారు. గ్రామాల్లో ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు, తెలంగాణ రాక ముందు, వచ్చిన తర్వాత పరిస్థితులపై చర్చపెట్టాలని కోరారు. ముఖ్యంగా యువత కాంగ్రెసోళ్ల తప్పుడు గ్యారెంటీలను విశ్వసించవద్దని సూచించారు. సుల్తానాబాద్ మండలం కందునూరిపల్లి(హన్మాండ్లపల్లి) బీఆర్ఎస్ సీనియర్ నేత చొప్పరి అంజన్న ఆధ్వర్యంలో గ్రామ యూత్ అధ్యక్షుడు చొప్పరి రాజు, ఉపాధ్యక్షుడు యాదగిరి నాగరాజు, ప్రధాన కార్యదర్శి మస్కంటి అరవింద్, కోశాధికారి గరిగంటి సాయి రాహుల్, గరిగంటి అర్జున్, హర్ష వర్ధన్, వెంకట్ శివ, చొప్పరి వంశీ, గంట సంజీవ్, పోగుల రాకేశ్, చొప్పరి రాము, లక్ష్మణ్, అభిరామ్, రాజు, చందు, నాగరాజు, సతీష్, వినయ్, మధు, రాజశేఖర్, విష్ణు వర్ధన్, బోయిని సంజీవ్, మధుసుధన్, సాగర్, శివ కుమార్, సాయితేజ, తేజ, రాజేశ్, అనిరుద్, మధుకర్, అశోక్, అనిల్, కనకరాజ్, వివేక్, అజయ్, శ్రీను, రమేశ్, సంతోష్, గణేష్, శివ, కాల్వశ్రీరాంపూర్ మండలం కూనారం గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు బోడుకల ఓదెలు, మీసాల కిష్టయ్య, మిట్టపెల్లి రాజమల్లు, కాదాసి లింగయ్య, కల్వల పోచాలు, ఎడెల్లి చంద్రయ్య, బోడ్కల పెద్దరాములు, మిట్టపెల్లి సదానందం, కుమారస్వామి, మీసాల పెద్ద శంకర్, గుంపుల ఓదెలు, కల్వల పెద్ద సంపత్, ఎడెల్లి చిన్న శంకర్, మారుపాక రాజ్‌కుమార్, ఆవునూరి సుమంత్, మోదుంపురం లక్ష్మణ్, మంగపేట కు చెందిన బుర్ర శ్రీనివాస్ గౌడ్ మోత్కూరి సదానందం, గుర్రం లక్ష్మయ్య బీఆర్ఎస్‌లో చేరారు. వీరికి ఎమ్మెల్యే గులాబీ కండువాలు కప్పి ఆహ్వానించారు. అనంతరం ఆయన యువత ఉజ్వల భవితకు బాటలు వేసిన ఘనత బీఆర్ఎస్ సర్కారుకే దక్కిందన్నారు. కేసీఆర్ పాలనలో సంక్షేమ ఫలం అందని ఇల్లులేదంటే అతిశయోక్తి కాదన్నారు. గతంలో ఊరిలో కేవలం పదిపదిహేను మందికో పింఛన్ ఇస్తే పరిస్థితి ఉండేదని, కానీ ఇప్పుడు అర్హులందరికీ అందిస్తున్నామని చెప్పారు. ఈ ప్రగతి నిరంతరం కావాలంటే కారు గుర్తుకు ఓటేయాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు గరిగంటి లక్ష్మీ రాజం, వార్డు సభ్యుడు చొప్పరి సదయ్య, గరిగంటి రాజు, మాజీ వార్డు సభ్యుడు గరిగంటి రాజేందర్, బొజ్జ శ్రీనివాస్, చొప్పరి నర్సన్న, కాల్వశ్రీరాంపూర్ ఎంపీపీ నూనేటి సంపత్, జడ్పీటీసీ వంగళ తిరుపతిరెడ్డి, కూనారం ఉప సర్పంచ్ బోడకుంట్ల తిరుపతి, ఎంపీటీసీ కొల్లూరి రమాదేవి రాజమల్లు, విండో చైర్మన్ గజవెల్లి పురుషోత్తం, నాయకులు కొట్టె రవీందర్, బొట్కు రవీందర్, గొర్ల సంతోష్, మంథని రాజయ్య, రెడ్డిరాజుల మోహన్, ఒర్సు స్వరూప, సర్పంచ్ బుర్ర మంగ సదానందం, ఉప సర్పంచ్ శేఖర్, నాయకులు బుర్ర తిరుపతి, కారంగుల రమేశ్, ములుకుంట్ల రమేశ్, రంగు సదానందం పాల్గొన్నారు.



గౌడ కులస్తులతో రామగుడం బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కోరుకంటి చందర్

# గౌడ కులస్తులకు అండగా ఉంటా..

గోదావరిఖని, నవంబర్ 5: రాష్ట్రంలోని గౌడ కులస్తులకు అండగా ఉంటానని రామగుండం బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కోరుకంటి చందర్ భరోసా ఇచ్చారు. ఆదివారం మార్కండేయ కాలనీ బృందావన్ గార్డెన్స్‌లో గౌడ కులస్తుల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. నియోజక వర్గంలో గౌడ కులస్తులు కోరిన విధంగా 28 గ్రామంలో కల్లు మండువాల వద్ద షెడ్ల నిర్మాణానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కమ్యూనిటీ హాల్‌నిర్మాణంతో పాటు ఐదెకరాల భూమిని కేటాయించేందుకు చర్యలు తీసుకుంటానని కార్యక్రమంలో గౌడ సంఘం నాయకులు కోట రవి, వంగ శ్రీనివాస్,బాలసాని స్వామి, తోడేటి శంకర్, పొన్నం విద్య లక్ష్మణ్, గంగ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# సమష్టిగా పనిచేసి దాసరిని గెలిపిద్దాం

- పెద్దపల్లి బీఆర్ఎస్ ఎన్నికల ఇన్‌చార్జి రవీందర్‌సింగ్



సుల్తానాబాద్‌రూరల్ : సర్పంచ్ రాజుతో మాట్లాడుతున్న బీఆర్ఎస్ ఎన్నికల ఇన్‌చార్జి సర్దార్ రవీంద ర్‌సింగ్, తదితరులు

సుల్తానాబాద్‌రూరల్,నవంబర్ 5: నాయకులందరూ సమష్టిగా పనిచేసి పెద్దపల్లి ఎమ్మెల్యేగా దాసరి మనోహర్‌రెడ్డిని మళ్లీ గెలిపిద్దామని పెద్దపల్లి బీఆర్ఎస్ ఎన్నికల ఇన్‌చార్జి సర్దార్ రవీందర్‌సింగ్ సూచించారు. సుల్తాన్‌బాద్ మండలం చిన్నబొంకూర్‌లో ఆదివారం ప్రచారం చేశారు. సర్పంచ్ ఆర్నకొండ రాజు ఇంటికెళ్లి ఆయనతో మాట్లాడారు. పార్టీ గెలుపునకు కృషి చేయాలని కోరారు. ఇక్కడ ఎంపీపీ పొన్నమనేని బాలాజీరావు, ఎంపీటీసీ ఫకీర్‌యాదవ్, రైతు బంధు కో-అర్డినేటర్ గుజ్జల అనంతరెడ్డి, నాయకులు ఒజ్జ సంపత్‌యాదవ్, ఉషణ కుమార్ ఉన్నారు.

# కాంగ్రెస్‌కు ఓటేస్తే కష్టాలే

- బీఆర్ఎస్‌ను గెలిపిస్తే మరింత అభివృద్ధి
- ఉద్యమనాయకుడు సీ సత్యనారాయణరెడ్డి



పెద్దపల్లి రూరల్ : పెద్దపల్లి మండలం భోజన్నపేటలో ఎన్నికల ప్రచారంలో నాయకులతో సి.సత్యనారాయణరెడ్డి

పెద్దపల్లి రూరల్, నవంబర్ 5: కాంగ్రెస్‌కు ఓటేసి కష్టాలు కొని తెచ్చుకోవద్దని పెద్దపల్లికి చెందిన బీఆర్ఎస్ ఉద్యమనేత సీ సత్యనారాయణరెడ్డి ప్రజలకు సూచించారు. బీఆర్ఎస్‌ను గెలిపిస్తేనే అభివృద్ధి, సంక్షేమ పథకాలు కొనసాగుతాయని చెప్పారు. ఆదివారం పెద్దపల్లి మండలంలోని హన్మంతునిపేట, రాంపల్లి, మారేడుగొండ, భోజన్నపేట గ్రామాల్లో ఎన్నికల ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యమకారులంతా ఏకమై దాసరిని అఖండ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు వేముల రామ్మూర్తి, సలేంద్ర కొమురయ్య యాదవ్, సర్పంచ్ తీగల సదయ్య, తీగల ధర్మపురి, ఆవుల సంతోష్ యాదవ్, మిషన్ రాజయ్య, కల్వల తిరుపతి, కట్ల సరస్వతి, మేకల కుమార్ యాదవ్, సామల సత్యం, రవి, తిరుపతిరెడ్డి, మద్దెల పోచాలు యాదవ్, సిరిశెట్టి కొమురయ్య, సదయ్య పాల్గొన్నారు.